# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 132 ప్రకాశం, బుధవారం 11- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ ను సీఎం చంద్రబాబు



ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి మంత్రి సి. ఆర్. పాటిల్ ను మర్యాదపూర్వకంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిశారు.కేంద్ర మంత్రికింజారపు రామ్మోహన్ నాయుడు , ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇతర పార్లమెంట్ సభ్యులు ఉన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన కమిటీ ఏర్పాటు

ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించిన కమిటీ



**కావలి, కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** బోగోలు మండలం లోని కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నూతన కమిటీని అధికారులు నియమించారు.కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సూచనలతో దేవస్థానం అభివృద్ధి దిశగా ఈ కమిటీని ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులుకావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నుకలిసి శాలవుతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలను తెలియజేస్తూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అందరూ సమిష్టిగా సహకరించాలని కోరారు.దేవస్థానం అభివృద్ధి,భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కమిటీ చురుకుగా పనిచేయాలని ఆయన సూచించారు.



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మండలంలోని పాలూరు–దొండపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో సాగు చేస్తున్న ప్రత్తి , మిరప పంటలను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం పరిశీలించి రసం పీల్చి పురుగులైన పెనుబంక, తెల్ల దోమ మరియు నల్లి ఉన్నట్లు గుర్తించారు. వీటి నివారణకు ఒక ఎకరానికి 20 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలని సూచించారు. క్రిమి సంహారకాల కన్నా ఎక్కువ పనితనం చూపిస్తాయని తెలిపారు. నానో యూరియా పిచికారి చేసుకొని మొక్కల పెరుగుదల రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయలు జగదీష్ రైతులు పాల్గొన్నారు

## పాకల బీచ్ ఫెస్టివల్ కు తరలిరావాలని నేతల పిలుపు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** ఈనెల 14, 15 తేదీలలో సింగరాయకొండ మండలం లోని పాకల వద్ద బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న సందర్భంగా... ఆ కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కందుకూరు పట్టణంలో మంగళవారం 2కే రన్ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జెడ్పి సీఈవో చిరంజీవి, సబ్ కలెక్టర్ హిమవంశీ, డీఎస్పీ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ అనూష, ఎంపీడీవో రత్నజ్యోతి తో సహా అనేకమంది అధికారులు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కాలేజీల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా గడుపుతూ సందడి చేశారు. కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఈ కార్యక్రమం కొనసాగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మన కందుకూరుకు దగ్గరలోని పాకల వద్ద ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్న బీచ్ ఫెస్టివల్ లో అందరూ పాల్గొనాలని, కుటుంబ సభ్యులతో తరలివచ్చి సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు. ప్రజలకు వినోదం, ఉల్లాసం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. నిత్యం ఒత్తిడితో, ఉరుకులు పరుగులతో జీవనం సాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో... బీచ్ ఫెస్టివల్ లాంటి కార్యక్రమాలు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొన్నారు.

మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించబోయే బీచ్ ఫెస్టివల్ లో అనేక వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బీచ్ అందాలను తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఇంకా ఇతర నాయకుల సహకారంతో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, కందుకూరు చుట్టుపక్కల ప్రజలంతా ఈ వేడుకల్లో పాలుపంచుకోవాలని దామచర్ల సత్య ఆహ్వానించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారధ్యంలో కందుకూరు నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా మారబోతోందని సత్య చెప్పారు. లక్షల కోట్ల రూపాయలతో పరిశ్రమలు రాబోతున్నాయని అన్నారు. కందుకూరు ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున లభిస్తాయని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తుందని దామచర్ల సత్య పేర్కొన్నారు.అంతకుముందు కోటారెడ్డి హాస్పిటల్ జంక్షన్ వద్ద, సభా వేదికపై నాయకులు అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ నుంచి విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ ఉల్లాసంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, కూటమి పార్టీ నేతలు అధికారులు, ఫ్రైడ్ మీడియా ఈవెంట్స్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంచర్ల శ్రీకాంత్‌కు ఘన స్వాగతం పలికిన ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్





**పామూరు, ఫిబ్రవరి 10, క్రైం కౌంటర్** ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఆహ్వానం మేరకు, ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు, కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికారికారిక సంస్థ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న ఏఆర్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి ఆతిథ్యం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మా కార్యాలయానికి మీరు విచ్చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన మీరు మాన్యశ్రీ చంద్రబాబు నియోజకవర్గంలో కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికారిక సంస్థ చైర్మన్‌గా నియమితులవడం మన జిల్లాకే గర్వకారణమని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కంటా కోటయ్య, గుత్తి మహేష్ జాజం మధు, వేముల జయరాములు,బండి రమేష్, బత్తుల సుబ్బారావు, దాసరి రమణయ్య, బొమ్మినేని రవి, పెద్దిశెట్టి గణేష్, పత్తి వెంకటేశ్వర్లు,దుర్గం శ్రీకాంత్, వేముల రమేష్, కేశవ రాయి విష్ణు వర్ధన్, ఒంగోలు బాబు, రాజు, పావులూరి సూరి, తియ్యపిండి కార్తీక్, గోసుల సురేంద్ర..కంపా పెంచలయ్య గంజిగుంట్ల సుధాకర్, గంజిగుంట్ల సుబ్రహ్మణ్యం మరియు పలువురు పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఏపీ రైతులకు గుడ్ న్యూస్.. ఇక వాట్సాప్‌లోనే బిందు సేద్యం సేవలన్నీ



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 10**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టు సేవలను ప్రభుత్వం ఇప్పుడు వాట్సాప్ వేదికగా అందుబాటులోకి తెచ్చింది. సాగునీటి సదుపాయాల కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, నేరుగా తమ స్మార్ట్‌ఫోన్ ద్వారానే పనులు పూర్తి చేసుకునేలా 'మన మిత్ర' పేరుతో ఈ సరికొత్త సేవలను మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేయడం ద్వారా పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు ఈ సేవలను పొందడానికి తమ మొబైల్ ఫోన్ నుండి 9552300009 అనే నంబర్‌కు వాట్సాప్‌లో కేవలం అని సందేశం పంపాల్సి ఉంటుంది. ఆ తర్వాత స్క్రీన్‌పై కనిపించే ఆప్షన్లలో ని ఎంచుకోవడం ద్వారా సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన మెనూ ఓపెన్ అవుతుంది. తెలుగులో సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన ఈ బాట్ ద్వారా నిరక్షరాస్యులైన రైతులు కూడా తమ కుటుంబ సభ్యుల సాయంతో సులభంగా దరఖాస్తు చేసుకునే వీలుంది. ఈ వాట్సాప్ వేదిక ద్వారా రైతులు ప్రధానంగా మైక్రో ఇరిగేషన్ సబ్సిడీల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. గతంలో దరఖాస్తు ఏ దశలో ఉందో తెలియక ఇబ్బంది పడే రైతులకు, ఇప్పుడు తమ 'అప్లికేషన్ స్టేటస్'ను ఎప్పటికప్పుడు ఫోన్ లోనే చూసుకునే వెసులుబాటు కలిగింది. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గడమే కాకుండా, సకాలంలో సబ్సిడీలు అందేలా పర్యవేక్షించడం ప్రభుత్వానికి కూడా సులభతరం అవుతుందికేవలం సమాచారం మాత్రమే కాకుండా, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు మరియు స్ప్రింక్లర్లను నేరుగా ఆన్‌లైన్ లోనే కొనుగోలు చేసే సదుపాయాన్ని కూడా ఇందులో చేర్చారు. సురక్షితమైన డిజిటల్ పేమెంట్ విధానాల ద్వారా చెల్లింపులు జరిపి, తమ పొలాలకు అవసరమైన సాగునీటి పరికరాలను రైతులు ఆర్డర్ చేయవచ్చు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి మరియు నీటి వృథాను అరికట్టడానికి ఈ డిజిటల్ అడుగు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# చెరువు నీళ్లు ప్రజల కోసం కాదు చేపల కోసమే.

**పామూరు , ఫిబ్రవరి 10, క్రైం కౌంటర్** మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సిపిఐ నాయకులు ప్రజలు మేలుకోరి కొత్తచెరువు నీళ్లు వృధాగా పోతుండగా చూసి సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు చరవాణిలో మాట్లాడటంతో నీళ్లు నిలిపివేశారు కానీ మంగళవారం ఉదయం మళ్లీ నీరు నీ వదిలారు .ఆ సమస్య పైన సిపిఐ నాయకులు అందరు కలిసి అర్జీ ఇవ్వడానికి వెళితే 20 లక్షలు పాట పాడుతుంది చేపల కోసమే నీళ్లు అని అనడం ఆశ్చర్యానికి గురిచేసింది. రాబోయే వేసవికాలం దృశ్యా పట్టణ ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా ఉన్న నీటిని ముందస్తుగా నిల్వ ఉంచుకోవాలనే జాగ్రత్తలు లేకుండా చాపల కోసమే నీళ్లు వదులుకుంటారు అనే ఉద్దేశం తో అధికారులే సమాధానం చెబుతున్నారంటే గుత్తేదారులకు వత్తాసు పలుకుతుండటమే అని విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ ప్రజలు మేలుకోరే విధంగా వచ్చేది ఎండ్ల కాలం బోర్లలో నీటి శాతం తగ్గుతుందని గతంలో ఇలాగే నీటి శాతం తగ్గితే పంచాయతీ వారే ట్యాంకర్లు పెట్టి నీళ్లను ప్రజలకు అందించారని తెలిపారు . ఇప్పుడు వృధాగా పోయే కొత్త చెరువు



నీళ్లను నిలిపివేయాలని సిపిఐ నాయకులు అందరూ పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి కి అర్జీ అందజేశారు. ఇప్పుడైనా ఉన్నతాధికారుల స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వజ్రాల సుబ్బారావు, ఆకుల మోహన్ రావు, సూరిబాబు, పాలపర్తి మస్తాన్ రావు, కిసం సింగ్ , సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ నేతల తీరుపై ఎమ్మెల్యే ఇంటూరి ధ్వజం!

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**2024 ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినప్పటికీ, జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతల పద్ధతి మారలేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. రాబోయే 2029 ఎన్నికల్లో, ఇంతకంటే దారుణ ఫలితాలు చూడక తప్పదని అన్నారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి దారుణాలు చూడలేక కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ప్రజలు ఇష్టపడలేదని అన్నారు. అయినప్పటికీ వైసిపినేతల్లో కొంచెం కూడా మార్పు రాలేదని, అధికార పక్షంపై బురదజల్లేలా ప్రతిరోజూ ఏదో ఒక కుట్ర చేస్తున్నారని విమర్శించారు. తిరుమల లడ్డు విషయంలో వైసిపి పెద్ద పాపం మూటగట్టుకుందని, కల్తీ నెయ్యి పాపాన్ని ఆ పార్టీ మోయాల్సిందేనని వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యి స్కాంను సిట్ నిర్ధారించినప్పటికీ, వైసీపీ నేతలు ఆ తప్పును సమర్థించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.అభివృద్ధితోపాటు ప్రజాసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అందులో పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 1089 మందికి సుమారు 9 కోట్ల రూపాయల చెక్కులు అందించామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుగుతున్నారని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వలేటివారిపాలెం మండలం 10 మంది లబ్ధిదారులకు 11.27 లక్షల రూపాయలు

లింగసముద్రం మండలం 6 మంది లబ్ధిదారులకు 5.16 లక్షల రూపాయలు

కందుకూరు మండలం ఎనిమిది మంది లబ్ధిదారులకు 6.74 లక్ష రూపాయలు

కందుకూరు పట్టణం 9 మంది లబ్ధిదారులకు 5.72 లక్షల రూపాయలు

ఉలవపాడు మండలం 11 మంది లబ్ధిదారులకు 13.98 లక్షల రూపాయలు

గుడ్లూరు మండలం 11 మంది లబ్ధిదారులకు 10.72 లక్ష రూపాయలు

మొత్తం 55 మంది లబ్ధిదారులకు 53.58 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ మా కుటుంబ ఆరోగ్య విషయంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకుహృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు పార్టీ నాయకులు షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, షేక్ సలాం పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలకు దీటుగా “అక్షర విద్యాసంస్థలు”

## ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

## ఘనంగా అక్షర విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు






**పామూరు, ఫిబ్రవరి 10 , క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని అక్షర విద్యాసంస్థల 17వ వార్షికోత్సవ వేడుకలను పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో మంగళవారం కదిరి సత్యప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు, కుప్పం అభివృద్ధి సాధికార సంస్థ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా , చెడు వ్యసనాలకు లోను కాకుండా, క్రమశిక్షణ గా చదివి, సమాజానికి ఉపయోగపడే విధంగా వివిధ రంగాలలో రాణించాలని వారు కోరారు. ముఖ్యంగా సాంకేతికతను మంచిగా ఉపయోగించుకుని విద్యార్థులు , మంచి నాయకత్వ లక్షణాలను ఏర్పరచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతం పామూరు పట్టణంలో కార్పొరేట్ కళాశాలకు దీటుగా అక్షర విద్య సంస్థల ను ఏర్పాటు చేసి సామాన్య విద్యార్థులను రాష్ట్రస్థాయి ర్యాంకులను పొందేలా చేసి రాష్ట్ర ప్రజల చూపు పామూరు వైపు చూసిన అక్షర విద్యాసంస్థల కరాస్పాండెంట్ మరియుఅధినేత కదిరి బాబు రంగారావు కృషి అభినందనీయమని అన్నారు.



అనంతరం విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తదుపరి విద్యార్థులకు ప్రైజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పామూరు మండలం మాజీ టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే శ్రీ ఆదిత్య రత్నం విద్యాసంస్థల ఫేర్వెల్ డే వేడుకలు




**పామూరు, ఫిబ్రవరి 10, క్రైం కౌంటర్** నేడు శ్రీ ఆదిత్య రత్నం విద్యాసంస్థల ఫేర్వెల్ డే వేడుకలు పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ నందు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రత్నం విద్యాసంస్థల అధినేత సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాకినేని శ్రీనివాస రావు , మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ గరికపాటి కరుణ కుమారి లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడతారని ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు వారు తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని కోరారు.

# అక్షరాస్యత అవగాహన కార్యక్రమం




**వలేటి వారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వలేటివారిపాలెం అవార్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండలములోని పోలినేనిపాలెం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది., ఈ కార్యక్రమంలో కళా జాత కళాకారులు పాటల ద్వారా ఆర్థికంగా ఎదుగుదల జాగ్రత్తలను తెలిపారు, మేనేజర్ సురేష్ కుమార్ డిపాజిట్ లోన్ల గురించి వివరించారు. గ్రామస్తులు శ్రద్ధగా విన్నారు.వ్యాపార ప్రతినిధి రత్నబాబు బ్యాంకు సేవలను గురించి వివరించారు.ఫీల్డ్ ఆఫీసర్ రవికిరణ్ వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

# రేపు జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న వైసీపీ..



**క్రైమ్ కౌంటర్ న్యూస్...**ఇవాళ రాత్రి 08:30 గంటలకు బెంగుళూరు నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలి!

### ఎస్ బి ఐ మేనేజర్ ఎస్ మహేంద్ర కుమార్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు , విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలని కందుకూరు బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ ఎస్ మహేంద్ర కుమార్ అన్నారుఅన్నారు. పట్టణంలో బ్రాహ్మణ పాలెం నందు ఉన్న ప్రాథమిక పాఠశాలలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలని అన్నారు. విద్య ఒక్కటే జీవితాన్ని మార్చేస్తుందని అన్నారు. తమ బ్యాంకు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా విద్యార్థులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్స్ కే అనిల్ కుమార్, జి నవీన్ కుమార్, బ్యాంకు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివరాత్రికి 30 ప్రత్యేక బస్సులు - ఆర్ఎం సత్యనారాయణ

### ఐదు డిపోల నుండి బీచ్ ఫెస్టివల్ కు ప్రత్యేక బస్సులు



లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లింగసముద్రం తిరుమనిశెట్టి కోటయ్య సమాధి మందిరం ,మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయం వద్ద జరుగు తిరునాళ్లకు కందుకూరు డిపో నుండి 30 ప్రత్యేక బస్సులను నడపడం జరుగుతుందని ఒంగోలు ఆర్.ఎం,డి.సత్యనారాయణ చెప్పారు. మంగళవారం రాత్రి 8 గంటలకు లింగసముద్రంలోని కోటయ్య సమాధి వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం అమల్లో ఉ న్నందున తిరునాళ్లకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని భావించి 30 సర్వీస్ లు నడుపుతామని చెప్పారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే సర్వీసులను పెంచుతామన్నారు. అదేవిధంగా కందుకూరు డిపో నుండి బీచ్ ఫెస్టివల్ కి ఐదు సర్వీసులను నడుపుతామన్నారు. కందుకూరు,ఒంగోలు,అద్దంకి,కనిగిరి ,పొదిలి డిపోల నుండి బీచ్ ఫెస్టివల్ కు ప్రత్యేక బస్సులు వేయడం జరుగుతుందని వివరించారు. అంతకుముందు ఆయన మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి గుడి వద్ద తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈయన వెంట సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాదు కండక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## మెనూ సక్రమంగా అమలు చేయడంలేదు సార్'

క్రైం కౌంటర్ న్యూస్ : ఉలవపాడు, ఫిబ్రవరి 10 'మెను సక్రమంగా అమలు చేయడం లేదు, చాలీచాలని భోజనం పెడుతున్నారు.. మా వార్డెన్‌తో మాట్లాడం సార్' అంటూ ఉలవపాడు ఎస్సీ బాలుర వసతి గృ హం విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు విన్నవించుకున్నారు. మంగళవారం సీఐఎ?సఫ్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యేకు వసతిగృహం విద్యార్థులు ఫిర్యాదు చేశారు. దగ్గరుండి ఆయనను హస్టల్‌కు తీసుకెళ్లి వారి దుస్థితిని ఎమ్మెల్యేకు చెప్పుకున్నారు. సాయంత్రం వేళ ఇచ్చే స్నాక్స్ సక్రమంగా ఇవ్వడం లేదని రాగి లడ్డూల పరిమాణం తక్కువగా ఉన్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. అదేవిధంగా మెనూ సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. సరిపడినంత అన్నం పెట్టడం లేదని, తాగేందుకు మంచి నీళ్లు కలుషితంగా ఉ న్నాయిని, స్నానానికి నీళ్లు మురికి నీళ్లు వస్తున్నాయని ఫిర్యాదు చేశారు. అక్కడే ఉన్న వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గతంలో కూడా పిల్లలు ఇలాంటి ఫిర్యాదు చేశారని, తీరు మార్చుకోకపోతే శాఖపరమైన చర్యలకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి వస్తుందన్నారు. ఇకపై నుంచి పిల్లల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి వసతి గృహం అ?ధికారికి సూచించారు. దీంతో పిల్లలు ఎమ్మెల్యే చూపించిన చొరవకు సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్ఠతకు "అన్నా"అడుగులు

### పార్టీ గ్రామ కమిటీలకు అన్నా శ్రీకారం

క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా..... 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం,వైఎస్సార్ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మరో అడుగు ముందుకేశారు. కూటమి ప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తూనే,గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మార్కాపురం మండలం జమ్మనపల్లె,కె.కొత్తపల్లె గ్రామలలో మంగళవారం ఆయన పర్యటించారు.

ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి,గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని,గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు....అదేవిధంగా జమ్మనపల్లె,కె.కొత్తపల్లె గ్రామాలకు సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు.పార్టీ నిర్మాణాన్ని



మరింత పటిష్టం చేస్తూ,భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు....

# బడ్జెట్ సమావేశాలు ప్రారంభ వేళ.. స్పీకర్ కీలక నిర్ణయం




క్రైం కౌంటర్ న్యూస్ :అమరావతి, ఫిబ్రవరి 10: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అసెంబ్లీలో ఎమ్మెల్యేల అటెండెన్స్‌కు సంబంధించి.. రిజిస్టర్లు ఉండవని స్పష్టం చేశారు. వారి హాజరను డిజిటల్ విధానంలోనే తీసుకుంటామని తెలిపారు. అంటే.. అసెంబ్లీలో ఇకపై ఎలక్ట్రానిక్ అటెండెన్స్ అమల్లోకి రానుందన్నారు. అలాగే అసెంబ్లీలో శాసనసభ్యుడు.. తనకు కేటాయించిన స్థానంలో కూర్చుంటేనే అటెండెన్స్ నమోదవుతుందన్నారు. ఫేషియల్ రికగ్నిషన్(ముఖ గుర్తింపు) ద్వారా మాత్రమే హాజరు నమోదు కానుందని స్పీకర్ స్పష్టం చేశారు. సభలో సభ్యులు తమ సీటులో కూర్చున్న తరువాత వారి ఫేస్‌ను కెమెరాలు క్యాప్చర్ చేస్తాయన్నారు. ఈ తరహా అటెండెన్స్ కోసం అసెంబ్లీలో ప్రత్యేక కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఎమ్మెల్యే కెమెరాకు ముఖం చూపించి వెళ్లినా.. హాజరు నమోదు కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. సభ్యుడు తప్పనిసరిగా తనకు కేటాయించిన సీటులో కూర్చుంటేనే అటెండెన్స్ నమోదయ్యేలా సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు వారు తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ విధానాన్ని కొనసాగిస్తున్నట్లు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ బులెటిన్ విడుదల చేశారు.

మరోవైపు గతంలో మాదిరిగా అసెంబ్లీలో సభ్యులు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్తే కుదరదని అసెంబ్లీ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో వైసీపీ సభ్యులు రిజిస్టర్‌లో సంతకాలు చేసి అనర్హత వేటు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో స్పీకర్ ఆదేశాల మేరకు బులెటిన్ విడుదల చేస్తున్నట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. ఇక బుధవారం ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అసెంబ్లీ నో సిట్టింగ్ డే అంటూ అసెంబ్లీ వర్గాలు ప్రకటించాయి. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో అసెంబ్లీ స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు సమావేశమయ్యారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలకు హాజరు కావాలంటూ గవర్నర్‌ను సభాపతి ఆహ్వానించారు.

# విద్యుత్తు చార్జీల భారం తగ్గాలి

### ట్రూ డౌన్ ఫలితాలు ప్రజలకే దక్కాలి
### ఆర్టీసీలో 1,000 ఈవీ బస్సుల కొనుగోలు
### మంత్రులు, కార్యదర్శులకు చంద్రబాబు దిశానిర్దేశం

క్రైం కౌంటర్ న్యూస్ : అమరావతి, ఫిబ్రవరి 10: ప్రజలపై విద్యుత్తు చార్జీల భారాన్ని గణనీయంగా తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విద్యుత్తు కొనుగోలు భారాన్ని కూడా యూనిట్ రూ.3.90 లకు తగ్గించుకునేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ట్రూడౌన్ ఫలితాలు ప్రజలకే అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడారు. "నెట్ జీరో ఎమిషన్ కాన్సెప్టుతో విద్యుత్ ఉత్పాదన జరగాలి. ఒక మీటరు వరకు భూగర్భ జలాలను పెంచడం ద్వారా దాదాపు రూ.4 వేల కోట్లు ఆదా అవుతుంది. పీఎం కుసుమ్, సూర్యఘర్ పథకాల కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులు వేగంగా చేపట్టాలి. కుప్పంలో ఇటీవల 5వేల పైచిలుకు ఈ-సైకిళ్లు పంపిణీ చేశాం. ఆర్టీసీలో కనీసం వెయ్యి ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. స్వయం సహాయక సంఘాలకు 'స్వయం' అనే పేరుతో బ్రాండ్‌ను రూపొందించాం. ఈ బ్రాండ్ ద్వారా తయారు చేసిన ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటలకు కూడా మంచి బ్రాండింగ్ రావాలి. సీమను ఉద్యాన రంగంలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతోపాటు ప్రైవేట్ పెట్టుబడులనూ ఆకర్షించాలి. రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. దీనిలో విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. మరోవైపు పట్టణాలు, నగర ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణానికి అసవరమైన భూ సేకరణ చేపట్టాలి. నిధులను పీసీబీ ద్వారా సమకూర్చుకోవాలి. తీర ప్రాంతంలో కోత నివారణకు




ఉపముఖ్యమంత్రి చేపట్టిన ప్రాజెక్టు అభినందనీయం' అని చంద్రబాబు అన్నారు.

విద్యుత్తు 'వ్యయాన్ని' గణనీయంగా తగ్గిస్తాం: సీఎస్

విద్యుత్తు రంగంపై ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రజంటేషన్ ఇచ్చారు. 'నీతి ఆయోగ్ రూపొందించిన ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ ట్రాన్సిషన్ బ్లూప్రింట్ (2025-35) ప్రకారం రాష్ట్రం శుద్ధ ఇంధన(క్లీన్ ఎనర్జీ) ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు దృఢంగా అడుగులు వేస్తోంది. అదే సమయంలో 2030 నాటికి యూనిట్ విద్యుత్తు కొనుగోలు వ్యయం రూ.4.20కి, 2035 నాటికి రూ.3.90కి తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించుకుంది. పర్యావరణ అనుకూల, తక్కువ వ్యయంతో కూడిన విద్యుత్తు సరఫరాను సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. నెట్ జీరో ఎమిషన్స్ లక్ష్యం దిశగా రాష్ట్రం అడుగులు వేస్తోంది. ప్రభుత్వ భవనాలపై 150 మెగావాట్ల వరకు సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసే కార్యక్రమం కొనసాగుతోంది' అని విజయానంద్ పేర్కొన్నారు. విద్యుత్తు శాఖ అమలు చేస్తున్న ప్రధాన కార్యక్రమాలైన పీఎం కుసుమ్, సూర్యఘర్ కార్యక్రమాల అమలును ఆయన వివరించారు.

# అలాంటోళ్లకు బ్రాహ్మణుడిని అని చెప్పుకునే అర్హతే లేదు.. గరికపాటి

క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 10 ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి నరసింహారావు గురించి తెలియని వారుండరు. ఆయన చెప్పే ఆధ్యాత్మిక అంశాల గురించి, ప్రవచనాల గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. పురాణాలు, ఇతిహాసాలలోని సారాంశాన్ని ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా వర్ణిస్తూ, నేటి యువతకు కనెక్ట్ అయ్యేలా చెప్తుంటారు గరికపాటి. తాజాగా కులాల పుట్టుక గురించి, కుల వివక్ష గురించి గరికపాటి నరసింహారావు తన శైలిలో విశ్లేషించారు. కులం పేరుతో ఒకరిని అవమానించడం లేదా తక్కువ చేసి చూడటం హిందూ ధర్మంలో లేదన్నారు గరికపాటి నరసింహారావు. నేటి సమాజంలో కులవ్యవస్థ చుట్టూ అల్లుకున్న అపోహాలను తన విశ్లేషణల ద్వారా బద్దలు కొట్టే ప్రయత్నం చేశారు.

ఈ క్రమంలోనే భగవద్గీతలోని అంశాలను గరికపాటి నరసింహారావు ప్రస్తావించారు. గీతలో కృష్ణ పరమాత్ముడు చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః అని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. గుణకర్మల ఆధారంగానే వర్ణ వ్యవస్థ ఏర్పడిందే తప్ప.. వ్యక్తి పుట్టుక ఆధారంగా కులాలు ఏర్పడలేదన్నారు. ఓ వ్యక్తి గుణం, అతను చేసే కర్మ అంటే పని ఆధారంగానే కుల వ్యవస్థ ఏర్పడిందని అన్నారు. బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ప్రతి ఒక్కరూ బ్రాహ్మణులు కాలేరని.. బ్రాహ్మణుడికి ఉ ండాల్సిన లక్షణాలు లేని వ్యక్తి, ఆ వృత్తిని పాటించని వ్యక్తికి.. బ్రాహ్మణుడిగా చెప్పుకునే అర్హత ఉండదన్నారు. గిరిజనుడు వేదాలు చదువుకుని పాఠాలు బోధిస్తే.. అతనే అసలైన బ్రాహ్మణుడని ధర్మశాస్త్రం చెప్తోందని గరికపాటి వివరించారు. అగ్రకులంలో పుట్టి, సమాజానికి హానికరంగా ప్రవర్తిస్తూ ఉంటే అతణన్ని అధముడిగా పరిగణించాలన్నారు.

# సినిమా



## పవన్ కల్యాణ్ సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షోకు వెళ్లి పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న టాలీవుడ్ హీరో.

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమా అంటే అభిమానుల హంగామా ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పోస్టర్స్, కటౌట్లు, పాలాభిషేకాలు, బాణసంచా.. అబ్బో థియేటర్ల ముందు ఓ రకమైన పండగ వాతావరణం ఉటుంది. ఇక ఒక్కోసారి అభిమానులను నియంత్రించేందుకు పోలీసులకు తమ లాఠీలకు కూడా పనిచెప్పాల్సి ఉంటుంది. 2013లో రిలీజైన అత్తారింటికి దారేది సినిమా ఎలాంటి సెన్సేషన్ సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సినిమా మొత్తం ఆన్ లైన్ లో లీకైనా ఈ మూవీ సంచలన విజయం సాధించింది. పవన సినిమాను థియేటర్లలో చూసేందుకు క్యూలు కట్టారు. కొన్ని చోట్ల ప్రేక్షకులను నియంత్రించేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ లు కూడా చేశారు. అలా అప్పుడు పవన్ కల్యాణ్ సినిమాకు వెళ్లి పోలీసుల చేతిలో లాఠీ దెబ్బలు తిన్న వారిలో ఒక టాలీవుడ్ హీరో కూడా ఉన్నాడు. అతను మరెవరో కాదు సంతోష్ శోభన్. చాలా గ్యాప్ తర్వాత కపుల్ ఫ్రెండ్లీ అనే యూత్ ఫుల్ లవ్ స్టోరీతో మన ముందుకు వస్తున్నాడీ యంగ్ హీరో. మిస్ ఇండియా బ్యూటీ మానస వారణాసి ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ప్రస్తుతం తన సినిమా ప్రమోషన్లలో బిజీ బిజీగా ఉంటున్నాడు సంతోష్ శోభన్. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ తన సినిమాను జనాల్లోకి తీసుకెళుతున్నాడు. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నాడీ ట్యా లెంటెడ్ హీరో. ఈ క్రమంలోనేఒక ఇంటర్వ్యూలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పై ఆసక్తికర కామెంట్స్ చేశాడు సంతోష్. 'నేను పపన్ కల్యాణ్ కు వీరాభిమాని. అత్తారింటికి దారేది సినిమా విడుదల సమయంలో నాపై పోలీసు లాఠీ చార్జ్ కూడా జరిగింది. ఆ సినిమ ఫస్ట్ డే ఫస్ట్ షో నేను కూడా థియేటర్ కు వెళ్లాను. టిక్కెట్లు దొరక్కపోవడంతో కొందరు సినిమా థియేటర్ అద్దాలు పగలగొట్టారు. దీంతో పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. ఆ సమయంలో నేను కూడా అక్కడే ఉన్నాను. పోలీసుల చేతిలో లాఠీ దెబ్బలు తిన్నాను. అలా పోలీసులతో దెబ్బలు తినడం అదే మొదటి, చివరిసారి కూడా' అని చెప్పుకొచ్చాడు సంతోష్ శోభన్. ప్రస్తుతం ఈ యంగ్ హీరో కామెంట్స్ నెట్టింట బాగా వైరలవుతున్నాయి. ముఖ్యంగా పవన్ ఫ్యాన్స్ ఇందుకు సంబంధించిన వీడియోను తెగ వైరల్ చేసేస్తున్నారు.





## క్యారెట్లు తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుందా?

మన శరీరానికి కొలెస్ట్రాల్ చాలా అవసరం. కానీ అది అధికమైతే తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. కానీ ఈ పెరిగిన కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి చాలా శ్రమ పడవల్సి వస్తుంది. అయితే మార్కెట్లో లభించే ఈ కూరగాయలను క్రమం తప్పకుండా తినడం వల్ల కొలెస్ట్రాల్ ఘననీయంగా తగ్గుతుంది. అవే కారెట్లు. శీతాకాలంలో సులభంగా లభించే క్యారెట్లు రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఒక వరం. క్యారెట్లను పోషకాల నిధిగా భావిస్తారు. క్యారెట్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. క్యారెట్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను నయం చేయవచ్చు.

క్యారెట్ల అతిపెద్ద ప్రయోజనం కంటి చూపును మెరుగుపరచడం. వీటిలో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు చాలా ముఖ్యమైనది. దృష్టి లోపం సమస్యను తగ్గిస్తుంది. అందుకే క్యారెట్లను కళ్ళకు ప్రయోజనకరంగా భావిస్తారు. దీనితో పాటు, జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో క్యారెట్లు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వాటిలోని ఫైబర్ మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఎల్లప్పుడూ గ్యాస్, అజీర్ణం లేదా మలబద్ధకంతో బాధపడేవారికి, క్యారెట్ తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

క్యారెట్లు గుండె ఆరోగ్యానికి కూడా మంచివి. వీటిలోని పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. క్యారెట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు. చర్మాన్ని అందంగా, ప్రకాశవంతంగా ఉంచడంలో క్యారెట్లు కూడా ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. దీనిలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని లోపలి నుంచి పోషిస్తాయి. చర్మ ముడతలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యారెట్ రసం తాగడం వల్ల చర్మానికి సహజమైన మెరుపు వస్తుంది.క్యారెట్లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కూడా సహాయపడతాయి. దీని పోషకాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. అంటే క్యారెట్‌లను సలాడ్, కూరగాయలు లేదా జ్యూస్ రూపంలో ఉపయోగించవచ్చు. శీతాకాలంలో ప్రతిరోజూ ఒకటి లేదా రెండు క్యారెట్‌లను పచ్చిగా లేదా జ్యూస్‌గా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే ఎక్కువగా తీసుకోవడం వల్ల కొంతమందిలో చర్మం పసుపు రంగులోకి మారడం (కెరోటినీమియా) వంటి చిన్న దుష్ప్రభావాలు ఏర్పడతాయి. కాబట్టి సమతుల్య పరిమాణంలో తినడం మంచిది.



## కాలేయాన్ని కడిగిన ముత్యంలా మెరిపించే పండు ఇది.

పండ్లు కాలేయ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో సమృద్ధిగా ఉండే పండ్లు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా ఆపిల్స్, కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి, విషాన్ని తొలగించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. పండ్లలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి కాలేయం నుంచి మలినాలను తొలగించడానికి, వాపును తగ్గించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడతాయి. యాపిల్‌లోని పెక్టిన్, ఫైబర్ కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడతాయి. ఇది శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కాలేయంపై ఒత్తిడిని తగ్గిస్తుంది.

యాపిల్స్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. వాటిలో ఉండే ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడంలో యాపిల్స్ ఉపయోగకరంగా భావిస్తారు. యాపిల్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాపిల్స్ లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, అవి ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. దీంతో తరచుగా వచ్చే ఆకలిని నివారిస్తుంది. బరువు నియంత్రణలో ఉంచడానికి సహాయపడుతుంది. యాపిల్‌లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇవి సాధారణ ఇన్ఫెక్షన్లను నివారించడంలో, శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడతాయి. యాపిల్‌లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి చర్మాన్ని పోషిస్తాయి. దాని ప్రకాశాన్ని పెంచుతాయి. అకాల చర్మ ముడతలను నివారిస్తాయి.

## టీమిండియాకు మరో బ్యాడ్‌న్యూస్.

నమీబియాతో జరిగే మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ పాల్గొనడంపై అనుమానాలు మొదలయ్యాయి. ఓనివేదికల ప్రకారం, అభిషేక్ శర్మ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు. ఢిల్లీలో టీం ఇండియాతో ప్రాక్టీస్ చేసేందుకు రాలేదు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆటగాళ్లందరూ ప్రాక్టీస్ చేశారు. కానీ అభిషేక్ ఆ గ్రూప్‌లో కనిపించలేదు. అభిషేక్ శర్మ కడుపు సమస్యతో బాధపడుతున్నాడని, అందువల్ల ప్రాక్టీస్ చేయలేకపోతున్నాడని నివేదికలు సూచిస్తున్నాయి. భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ కూడా ఈ విషయంపై కీలక అప్డేట్ అందించాడు.

అభిషేక్ శర్మ ఆడటంపై సందిగ్ధం..?

ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన టెండెస్కతే, ఇంకా రెండు రోజులు మిగిలి ఉన్నాయని, నమీబియాతో జరిగే మ్యాచ్‌కు అభిషేక్ అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నానని తెలిపాడు. టీం ఇండియా అసిస్టెంట్ కోచ్ ప్రకటన ప్రకారం అభిషేక్ శర్మ ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నాడని, రెండవ మ్యాచ్‌లో అతను పాల్గొనడం సందిగ్ధం నెలకొంది. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో మొదటి బంతికే ఔటవడం ద్వారా అభిషేక్ శర్మ మొదటి మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు.

సంజు సామ్సన్ కు లక్కీ ఛాన్స్..?

నమీబియాతో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆడకపోతే, సంజు సామ్సన్ తిరిగి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి రావొచ్చు. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 12న జరుగుతుంది. సంజు, ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించవచ్చు. మొదటి మ్యాచ్‌లో సంజు సామ్సన్‌కు అవకాశం రాలేదు. ఇషాన్ కిషన్ అద్భుతమైన ఫామ్ కారణంగా అతను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పుకున్నాడు. అయితే, అభిషేక్ లేనప్పుడు సంజూకు అవకాశం లభించవచ్చు.

బుమ్రా రీఎంట్రీ..

అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్ కు దూరమైన జస్ప్రీత్ బుమ్రా రెండవ మ్యాచ్ కు తిరిగి రానున్నాడు. ఢిల్లీలో జరిగిన ప్రాక్టీస్ సెషన్ లో ఆటగాడు ఫిట్ గా కనిపించాడు. ప్రశ్న ఏమిటంటే, బుమ్రా ఫిట్ గా ఉంటే సిరాజ్ ను ఆడిస్తారా లేదా అనేది చూడలి. సిరాజ్ మొదటి మ్యాచ్ లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన సంగతి తెలిసిందే. మరి సిరాజ్ ను తప్పించే సాహసం చేస్తారా అనేది చూడాలి. టీం ఇండియాకు మరో శుభవార్త ఏమిటంటే వాషింగ్టన్ సుందర్ జట్టులోకి వచ్చాడు. న్యూజిలాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో ఈ ఆటగాడు సైడ్ స్ట్రెయిన్ తో బాధపడ్డాడు. కానీ ఇప్పుడు పూర్తిగా ఫిట్ గా మారాడు.



## గర్ల్ ఫ్రెండ్‌కే కాదు, ఫ్యామిలీకి నో ఎంట్రీ..

ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచ కప్ సమయంలో ఆటగాళ్లను వారి కుటుంబాలతో ఉండనివ్వకూడదనే ప్రస్తుత విధానానికే కట్టుబడి ఉండాలని భారత క్రికెట్ నియంత్రణ బోర్డు నిర్ణయించింది. టీం ఇండియా ఆటగాళ్లు అభ్యర్థనలు చేసినా.. బీసీసీఐ మాత్రం ఒప్పుకోలేదు. ప్రధాన టోర్నమెంట్ల కోసం ఇప్పటికే అమలులో ఉన్న మార్గదర్శకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సవరించకూడదని బోర్డు నిర్ణయించింది. ఈ క్రమంలో హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ ల రిక్వెస్ కూడా ఒప్పుకోలేదంట. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ లో భారత జట్టు 1–3 తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన తర్వాత విదేశీ పర్యటనలతోపాటు, కీలక టోర్నమెంట్ల సమయంలో ఫ్యామిలీతో కలిసి ఉండడంపై బీసీసీఐ కఠినమైన నియమాలను జారీ చేసింది. అధికారిక విధానం ప్రకారం, ఆటగాళ్ళు తమ కుటుంబాలను 14 రోజుల వరకు తమతో తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. అయితే పర్యటన 45 రోజుల కంటే ఎక్కువ కాలం ఉంటుంది.

2026 టీ20 ప్రపంచ కప్ సందర్భంగా ఆటగాళ్ల అభ్యర్థనను తిరస్కరించిన బీసీసీఐ..

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, ఆటగాళ్ల భార్యలు లేదా కాబోయే భార్యలు జట్టుతో ప్రయాణించి వారితో ఉండవచ్చా అనే దానిపై బీసీసీఐ నుంచి వివరణ కోరింది. ఈ క్రమంలో బీసీసీఐ ఈ అభ్యర్థనను తిరస్కరించింది. కుటుంబ సభ్యులను ఆటగాళ్లతో ఉండటానికి అనుమతించబోమని పేర్కొంది.

టీమిండియా షెడ్యూల్..

ఫిబ్రవరి 7న ముంబైలోని వాంఖడే స్టేడియంలో అమెరికాపై 29 పరుగుల తేడాతో భారత్ తమ టీ20 ప్రపంచ కప్ 2026 ప్రచారాన్ని ప్రారంభించింది. మార్చి 8న భారత్ ఫైనల్‌కు చేరుకుంటే టీమిండియా ఆటగాళ్ల షెడ్యూల్ ఒక నెల కంటే కొంచెం ఎక్కువ సమయం పడుతుంది. కుటుంబ సభ్యులతో గడపడానికి బీసీసీఐ నిర్దేశించింది కేవలం 14 రోజులే. దీంతో ఆటగాళ్లు బీసీసీఐని అభ్యర్థించారు. కానీ ఇందుకు బోర్ట్ ఏమాత్రం ఒప్పుకోలేదు.

తొలి విజయం తర్వాత, జట్టు ముంబై నుంచి ఢిల్లీకి ప్రయాణించింది. ఇప్పుడు ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో జరిగే గ్రూప్–స్టేజ్ మ్యాచ్ కోసం శ్రీలంకకు వెళ్లనుంది. ఆ తర్వాత తమ చివరి గ్రూప్ మ్యాచ్ కోసం భారతదేశానికి తిరిగి రానుంది.

మెన్ ఇన్ బ్లూ సూపర్ 8, నాకౌట్ దశలకు చేరుకుంటే, ఈ ప్రయాణం మరింత పెరగనుంది. ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు అనేక ద్వైపాక్షిక సిరీస్‌లను కూడా ఆడింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులను జట్టుతో ఉండటానికి అనుమతించలేదు.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com